క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేల్పూర్: ఉత్తర భారతదేశానికి చెందిన చెడ్డీ గ్యాంగ్ పక్క జిల్లాల్లో దోపిడీలకు పాల్పడుతున్నందున వేల్పూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లినట్లయితే బంగారు ఆభరణాలు, డబ్బులు ఇంట్లో ఉంచవద్దని సూచించారు. ఎవరైనా అనుమానంగా కనిపిస్తే డయల్ 100కు లేదా 8712659682, 8712659760 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి



బాల్కొండ: పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని బాల్కొండ ఏఎస్సై శంకర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలన్నారు. వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి అన్నారు. శాంతి కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ప్రశాంతత



ఆర్మూర్‌టౌన్: ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్‌లో పీఎస్ఎస్ఎం నవనాథపురం కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహించనున్న మెగా శాఖహార ర్యాలీకి, శ్రీ జ్ఞాన సరస్వతి పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభత్సానికి ఆర్మూర్ నుంచి కమిటీ సభ్యులు తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కమిటీ సభ్యులు సాయికృష్ణారెడ్డి, తిరుమల గంగారంరెడ్డి, ప్రేమ్‌కుమార్, ధ్యానులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

బోధన్‌టౌన్(బోధన్): పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింపచేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు పట్టణంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం రెండోరోజు కొనసాగాయి. నాయకులు లక్ష్మిగారి భూమయ్య, బండారి పోశెట్టి, బూరె శంకర్, వినోద్, రవి, కుమార్ ఉన్నారు.

ఆలయ స్వాగత తోరణ నిర్మాణానికి భూమి పూజ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహాలక్ష్మి మందిరం స్వాగత తోరణ నిర్మాణానికి ఆర్మూర్ ప్రజా ఐక్యసమితి సర్వ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం భూమిపూజ చేశారు. సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, కర్తన్ దినేష్, శివ, రవీందర్ పాల్గొన్నారు.

నియామకం



వేల్పూర్: మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పడగల్ గ్రామానికి చెందిన సూత్రాల మహేశ్‌గౌడ్‌ను ఆదివారం జిల్లా అధ్యక్షుడు అబ్బగోని అశోక్‌గౌడ్ నియమించారు. పడగల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు.



పెర్కిట్ మండల పరిషత్ కార్యాలయంలో..



నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో..



మాక్లూర్ మండల కేంద్రంలో..



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో..



బీజేపీ ఆధ్వర్యంలో ..

ఘనంగా సమైక్యత దినోత్సవం

- ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండా ఆవిష్కరణ
- బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహణ

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుంచి విముక్తి పొంది, భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం అయింది. దీంతో ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవంగా వేడుకలు నిర్వహించారు. అలాగే బీజేపీ ఆధ్వరంలో తెలంగాణ విమోచన దినోత్సవంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. అలాగే వామపక్ష పార్టీల నాయకులు తెలంగాణ విద్రోహ దినం అంటూ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. బోధన్‌లో బీఎస్పీ నాయకులు తెలంగాణ పునర్విముక్తి దివస్ నిర్వహించారు.



రుద్రూర్ మండల కేంద్రంలో..



బోధన్ పట్టణంలో..



బోధన్ ఆర్డీవో ఆఫీసులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీవో రాజాగౌడ్, అధికారులు



బోధన్ బీఎస్పీ ఆఫీసులో..



సాలూర గ్రామంలో..



బోధన్ మున్సిపాలిటీలో..



నవీపేట మండల కేంద్రంలో..



చందూర్ మండల కేంద్రంలో..



మెండోరా మండల కేంద్రంలో..



బాల్కొండలో..



కమ్మర్‌పల్లిలో..



పచ్చలనడ్కుడలో..



నవీపేటలో..

వైభవంగా విశ్వకర్మ జయంతి





నందిపేటలో యాగం చేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘు సభ్యులు.. రుద్రూర్‌లో ..

నందిపేట్‌ర్మూర్‌టౌన్/రుద్రూర్/బోధన్/బాల్కొండ/వేల్పూర్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూజలు చేశారు. పలు గ్రామాల్లో అన్నదానాలు నిర్వహించారు.



ముప్కాల్‌మండల కేంద్రంలో..

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



డొంకేశ్వర్/ఆర్మూర్‌టౌన్/బోధన్/ఎడపల్లి/నవీపేట/బోధన్‌టౌన్/వర్ని/రుద్రూర్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.



ఉత్తమ జీపీలకు అవార్డుల ప్రదానం





ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆలూర్ సర్పంచ్ కల్లెం మోహన్‌రెడ్డి.. లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ

పెర్కిట్/వర్ని/వేల్పూర్: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో రోడ్లు భవనాల శాఖ, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి స్వచ్ఛ్ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంవత్సరానికి ఎంపికైన గ్రామాలకు అవార్డులను ప్రదానం చేశారు. ఆలూర్, చందూర్ మండలంలోని చందూర్, లక్ష్మాపూర్ గ్రామపంచాయతీలు, వేల్పూర్ మండలం కుకునూర్ జీపీలు స్వచ్ఛ్ సర్వేక్షన్ గ్రామీణ్ పురస్కారానికి ఎంపికయ్యాయి. ఈసందర్భంగా మంత్రి చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జీపీ పాలకవర్గ సభ్యులు అవార్డులను అందుకున్నారు.



కుకునూర్ సర్పంచ్ విజయ, ఎంపీపీ భీమజమున

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ఆర్మూర్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడి టీచర్లు.. రుద్రూర్‌లో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/బోధన్‌రూరల్: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో చేపట్టిన సమ్మె ఆదివారం 7వ రోజు కొనసాగింది. ఆర్మూర్, రుద్రూర్‌లో అంగన్‌వాడీలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. బోధన్‌లో చెడు వినద్దు, చెడు మాట్లావద్దు, చెడు చూడవద్దు అని చెవులు, కళ్లు, నోరు మూసుకుని నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



ఆర్మూర్‌టౌన్: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, ప్రతిఒక్కరూ గోనే సంచులు తీసుకువెళ్లాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ అన్నారు. ఆర్మూర్‌లో ఆదివారం మున్సిపల్ ఆధ్వర్యంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 క్యాంపెన్‌లో భాగంగా మానవహారం, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె ప్రజలను కోరారు. మున్సిపల్ డీఈ భూమేష్, సానిటరి ఎస్సై మహేష్, శేఖర్, దత్తాద్రి, పూర్ణమౌళి, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



సుర్బిర్యాల్‌లో మట్టి గణపతులను అందజేస్తున్న ఉపాధ్యాయులు.. ఆర్మూర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



బోధన్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

పెర్కిట్(ఆర్మూర్)/ఆర్మూర్‌టౌన్/బోధన్: ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులను ఆదివారం గ్రామస్తులకు అందజేశారు. ఆర్మూర్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. బోధన్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – చాంగురే బంగారు రాజా (తెలుగు) - 10.10, 7.10 రామన్న యూత్: 1.00 ఖుషి: 3.45, బిచ్చగాడు: 10.00
- స్క్రీన్-2 – మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
- స్క్రీన్-3 – మార్క్ ఆంటోని : 10.10, 1.20, 7.05, 10.15
- స్క్రీన్-4 – జవాన్ (తెలుగు)- 11.00, 2.35, జవాన్ (హిందీ)- 6.10, 9.45

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



బోధన్ నుంచి తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు.. కమ్మర్‌పల్లి నుంచి..

ఆర్మూర్‌టౌన్/బోధన్/బోధన్‌టౌన్/బాల్కొండ/కమ్మర్‌పల్లి: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలాల వారీగా నాయకులు ప్రత్యేక వాహనాల్లో సభకు వెళ్లారు.

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని మారంపల్లి గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ లోకసత్తెవ్వ పంపిణీ చేశారు. ఎంపీటీసీ రాజగంగు జనార్ధన్, ఉపసర్పంచ్ రవి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్ అందజేశారు. ఉపసర్పంచ్ రాము, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని సిర్పూర్ గ్రామంలో గంగపుత్ర సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఎంపీటీసీ సంజీవ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఆదివారం మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డికే ఓటు వేస్తామని పేర్కొన్నారు. తీర్మాన ప్రతిని రైతుబంధు కోఆర్డినేటర్ కొమ్ముల రాజేంధర్‌రెడ్డికి అందజేశారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు

బోధన్: పట్టణంలో ఎన్డీఎస్ఎల్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 44వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ మూసివేత నాటి నుంచి బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎల్‌వోసీ అందజేత



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో ఓ బాధితుడికి వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్‌వోసీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.